క్లుప్తంగా

రేషన్ షాపుల తనిఖీ



ధన్వాడ: రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సింధుజా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రేషన్‌షాపులో బియ్యం సరఫరా చేసే ఎంఎల్ఎస్ పాయింట్‌ను, పలు రేషన్‌షాప్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. రేషన్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్ ఉన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



మక్తల్: మండలంలోని దాసర్‌దొడ్డిలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ.. బాలింతలు బిడ్డకు పట్టించే తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోపాల్‌రెడ్డి, కార్యదర్శి అరవింద్, ఏఎన్ఎం పద్మ, అంగన్‌వాడీ టీచర్లు బసిలింగమ్మ, సువర్ణ, ఆయాలు కవిత, లక్ష్మి, నర్మద, పార్వతమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో

పట్టణంలోని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డీవీచారి ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణీ, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రమేష్‌రావు, చంద్రకాంత్‌గౌడ్, అంజన్‌ప్రసాద్, అంబాదాస్‌రావు, కర్నిస్వామి, జైపాల్‌రెడ్డి, కట్టసురేష్, పృధ్వీరాజ్ పాల్గొన్నారు.

మాగనూర్: పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని మండల వైద్యాధికారిణి నాగజ్యోతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు.. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ.. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తులసి, జగదీశ్వరి, అశ్విని, మానస, ఆయాలు పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ



ఊట్కూరు: మండలంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు బుధవారం కొల్లూరు గ్రామానికి చెందిన పి. నర్సింహారెడ్డి మైక్‌సెట్‌ను అందించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. 15 వేల విలువగల మైక్‌సెట్, తదితర సామగ్రిని అందించారు. అనంతరం పాఠశాల సిబ్బంది శాలువాతో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ముగ్దుం జయప్రకాష్, పాఠశాల కార్యదర్శి రమేష్‌బాబు, శంకర్, పోలప్ప తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న స్టాఫ్ నర్సుకు సన్మానం

మద్దూరు: మద్దూరు పీహెచ్‌సీలో దాదాపు 14ఏళ్ల పాటు వైద్య సేవలు అందించిన వైద్యసిబ్బంది నరేష్ బదిలీపై బిజినేపల్లి పీహెచ్‌సీకి బదిలీ కావడంతో బుధవారం స్థానిక పీహెచ్‌సీలో ఆస్పత్రి శానిటేషన్ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది మహేష్, చిట్టమ్మ, మణెమ్మ, మధు, వెంకటయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



ఊట్కూరు: కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంల్ మాస్‌లైన్ కార్యదర్శి పి. రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కొత్తపల్లిలో వాల్‌పోస్టర్‌ను విడుదలచేసి మాట్లాడారు.. ఈ నెల 8న చలో కలెక్టరేట్ కార్యాలయాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, రామాంజనేయులు, నర్సింహులు, సత్యప్ప పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మరికల్: ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు.. ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ జమీల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రామ్మోహన్, చెన్నయ్య, రాజు, అనిల్, అశోక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయం



రమేష్‌శెట్టి దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ధన్వాడ: కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే పెద్ద ఎత్తున ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేసిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమేష్‌శెట్టి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ పాల్గొన్నారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను బాధ్యతతో విధులు నిర్వహించి వారిని ఉన్నతపౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. విద్యారంగం అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. పదవీ విరమణ పొందిన రమేష్‌శెట్టి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని, ఆయనను తోటి ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం రమేష్‌శెట్టి దంపతులను శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. రమేష్ తన పదవీకాలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని సుదీర్ఘకాలం పాటు విద్యాశాఖలో పనిచేసి ఈ ప్రాంతంలో ఎంతోమంది విద్యార్థులకు బంగారు బాటలు వేశారని తెలిపారు. అనంతరం జీహెచ్‌ఎం రమేష్ దాతగా ముద్రించిన ప్రముఖ కవి కడదాసువెంకటదాసు రచించిన ధన్వాడ శ్రీ వెంకటేశ్వర శతకం పుస్తకాలను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, డీఈఓ అబ్దుల్ ఘని, రవీందర్, జిల్లా యువజన సంక్షేమశాఖ అధికారి వెంకటేష్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు గోవర్ధన్‌గౌడ్, ఉమేష్, మాధవి, శ్రీనివాస్‌గౌడ్, హెచ్‌ఎం నర్సింహచారి పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి బదిలీ సహజం

నారాయణపేట: ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని డీపీఆర్‌ఓ రషీద్ అన్నారు. బుధవారం డీఆర్డీఏ పీడీ రాజేశ్వరి నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి డీపీఆర్‌ఓతోపాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, అబ్దుల్ ఖలీల్, ఏఎస్ డబ్ల్యూఓ ఉమాపతి, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ అంజయ్య పాల్గొన్నారు. అనంతరం డీఆర్డీఏ రాజేశ్వరిని శాలువాతో సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ మేరకు.. ఆమె జిల్లాకు చేసినసేవలపై ప్రశంసించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ ఉద్యోగులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



నారాయణపేటలో..

ఉపాధ్యాయుడికి వీడ్కోలు

ఊట్కూర్: తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు పదవీ విరమణ పొందడంతో ఆయన స్వగ్రామంలో బుధవారం రాత్రి శోభా యాత్ర చేపట్టి సాధరంగా ఉపాధ్యాయుడి ఇంటివద్ద విద్యార్థులు వీడ్కోలు పలికారు. వివరాలు ఇలా... ఊట్కూర్ గ్రామానికి చెందిన శెట్టి రమేష్ కుమార్ ఆరేళ్లుగా ధన్వాడలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహించారు. ఆయన విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. అనంతరం ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆయనను సన్మానించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తానుంచి ఎల్‌బీనగర్‌లోని ఆయన ఇంటి వరకు శోభయాత్ర చేపట్టారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ గరిమానరు



పల్లె తండాలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రామన్న

కృష్ణా: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడుపుతారని శిక్షణ కలెక్టర్ గరిమానరు అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని కున్సి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ మేరకు.. ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, ఉపాధ్యాయులు నరేందర్, నాయకులు నల్లె నర్సప్ప, అంజప్పగౌడ పాల్గొన్నారు.

మక్తల్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని మాద్వార్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వన మహోత్సవానికి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ప్రత్యేకంగా కార్యచరణ చేపట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా తాగునీరు కలుషితం కాకూడదని ట్యాంకుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎంపీఓ రహమాత్‌ద్దిన్, ఏపీఓ శ్రీనివాస్, కార్యదర్శులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రామాంజనేయులు, రాము, నరేష్ పాల్గొన్నారు.

మద్దూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనంపై గ్రామస్థాయి అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీడీఓ రామన్న బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పల్లెగడ్డతండా, కొమ్మురు, తదితర గ్రామాల్లో పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ



మక్తల్: కేరళ రాష్ట్రం వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి బీభత్సానికి గుర్రై కొండ చరియలు విరిగిపడి పెద్ద విపత్తు సంభవించిందని, దేశ ప్రజలందరూ స్పందించి మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకోవాలని సీపీఎం నాయకులు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు అన్నారు.. బుధవారం మండలంలోని పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, ఆంజనేయులు, గోవిందురాజ్, దేవప్ప, నయ్యూమ్, లక్ష్మణ్, తిమ్మప్ప పాల్గొన్నారు.

రిటైర్డు ఉపాధ్యాయుడికి సన్మానం

కృష్ణా: మండంలోని కున్సి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఇటీవల పదవీ విరమణ పొందడంతో బుధవారం బీఆర్ఎస్ యువ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. మండలంలోని గుడెబల్లూర్, కృష్ణా, కున్సి గ్రామాల్లో ఆయన విధులు నిర్వహించడంతో పాటూ ఆయా గ్రామాల్లోని యువకులకు, నాయకులకు ఆదర్శంగా నిలిచారు. అందుకు గాను బీఆర్ఎస్ నాయకులు ఆయన ఛాయ చిత్రం ఉన్న ఫొటోను బహుకరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు సంతోష్, మాజీ సర్పంచ్ అంబ్రేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం



చేనేత కార్మికుడిని సన్మానిస్తున్న రైతు సంఘం నాయకులు

నారాయణపేట: జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో చేనేత దినోత్సవం సందర్భంగా రైతు సంఘం నాయకులు చేనేత నాయకులను శాలువాతో సన్మానించారు. ఈ మేరకు.. పలువురు రైతు సంఘం నాయకులు మాట్లాడారు. నారాయణపేట ప్రాంతం చేనేత రంగానికి ప్రముఖంగా ఆధారపడి ఉందని, కార్మికులకు పరిశ్రమలు ఏర్పాటుచేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పద్మశాలి చేనేత సంఘం ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్‌లోని మహాత్మాగాంధీజీ విగ్రహానికి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్ క్యాతన్ రఘునాథ్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో చేనేత కార్మికులు వెంకటేష్ కమలాపూర్, రైతుసంఘం నాయకులు వెంకోబా ఆనంత్‌రెడ్డి, ఆకుల వెంకటప్ప, ప్రభువు మిస్కిన్, రాఘవేంద్ర, గొడుగు లక్ష్మినారాయణ, మహదేవ్, సత్యనారాయణ, హన్మంతు, నాగరాజు, పద్మశాలి సంఘం నాయకులు సంబర్ శ్రీనివాస్, డాక్టర్ బోర్ల చింతలయ్య, కర్లి నర్సింహులు, కర్లి రాజశేఖర్, ప్రవీణ్‌కుమార్, వరప్రసాద్, సిరం వెంకటేష్, తిలక్‌బాబు, భోగం శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం అందజేత

కొత్తకోట రూరల్: మండలంలోని పామాపురం గ్రామానికి చెందిన వడ్డె వెంకటరమణ (28) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి దృష్టికి విషయం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఇవ్వాలని సూచించారు. దీంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతుడి ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో రాంచంద్రయ్యయాదవ్, నరేష్, ఆంజనేయులు, ఎండీ నిరంజన్, అయ్యపురెడ్డి, కుర్మన్న, ఎండీ వల్లి, రవి తదితరులు ఉన్నారు.

కళాశాల ఆవరణలో మద్యం సీసాల పెంకులు



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాల ఆవరణలో గ్రామానికి చెందిన కొందరు యువకులు రాత్రి వేళల్లో మద్యం తాగి.. సీసాలను మైదానంలో వేస్తున్నారు. దీంతో పాటు సీసాలను పగలగొట్టడంతో మైదానంలో గాజు పెంకులు, ఖాళీ సీసాలు పడి ఉన్నాయని కళాశాల అధ్యాపకులు కురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం కళాశాలకు వచ్చిన విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. గుడికి ఎంత ప్రాధాన్యం ఉందో.. బడికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా.. వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు పోలీసులను కోరారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఆత్మకూర్: నూతనంగా వచ్చిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడి అప్పగించినట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు. ఆత్మకూర్ మండలంలోని పిన్నంచర్లకు చెందిన వెంకటేష్ జూన్ 21వ తేదీన ఆత్మకూర్‌కు బైక్‌పై వస్తుండగా సెల్‌ఫోన్ పడిపోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ ఆచూకీని కనుక్కొని అప్పగించినట్లు తెలిపారు.

షీటీంపై అవగాహన కలిగి ఉండాలి



జాజాపూర్ స్కూల్‌లో అవగాహన కల్పిస్తున్న బాలరాజు



మరికల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ కళాబృందం సభ్యులు

నారాయణపేట రూరల్: మహిళలు, బాలికలు తప్పకుండా షీటీంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సభ్యులు బాలరాజు అన్నారు. బుధవారం మండలంలోని జాజాపూర్ జెడ్పీ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పని ప్రదేశాల్లో మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 8712670398కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లు వాహనాలను నడిపించొద్దని, విపత్తు నివారణ చట్టం అమలులో ఉన్నందున నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. కార్యక్రమంలో షీటీం బృందం సభ్యురాలు అమీనా, చెన్నయ్య, పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

మరికల్: విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని పోలీస్ కళాబృందం సభ్యులు రామచంద్రయ్య అన్నారు. మండలంలోని తీలేర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సైబర్ నేరగాళ్లపై అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు సెల్‌ఫోన్‌ను అతిగా వినియోగించుకోకుండా అవసరాలకు వాడుకోవాలని సూచించారు. అమ్మాయిలు, మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటయన్నారు. హెచ్‌ఎం అనురాధ, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

తిరుపతి దేవస్థానంలో తిప్పడంపల్లి భజన మండలి ప్రదర్శన

ఆత్మకూర్: తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో తిప్పడంపల్లి గ్రామ భజనమండలి సభ్యులు బుధవారం భజన కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన ఆంజనేయస్వామి భజనమండలి సభ్యుల బృందం 20 ఏళ్లుగా తిరుపతి దేవస్థానంలో భజనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమకు ఈ అవకాశం కల్పిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భజన మండలిసభ్యులు మాకం కృష్ణ, బాల్‌రాజు, పరమేష్, శాంతన్న, తిరుపతయ్య, సిద్ధయ్య, నాగరాజు, లింగన్న, చంద్రాయుడు ఉన్నారు.



దేవస్థానంలో ప్రదర్శన ఇస్తున్న భజన మండలి సభ్యులు

మెరుగైన వైద్య సేవలు అందించాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

కోస్గి: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిని స్థానిక నాయకులతో కలిసి తనిఖీ చేశారు. ఈ మేరకు.. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను, వైద్యులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మౌళిక వసతులపై ఆరా తీయగా పోస్టుమార్టం గది, జనరేటర్, ఓపీ సామాగ్రి, తాగునీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్ కావాల్సి ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ అనుదీప్ వివరించారు. రోగులకు కావాల్సిన మందులు లేక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానిక నాయకులు ఫిర్యాదు చేశారు. ఆస్పత్రిలో రోగులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించి మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రత్యేకాధికారి తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనుదీప్, మండల కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్‌మార్చ్

మద్దూరు: శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటి ఉన్నారని నమ్మకం కల్పించడమే ఫ్లాగ్‌మార్చ్ ప్రధాన లక్ష్యమని కోస్గి సీఐ దస్రు నాయక్ తెలిపారు. బుధవారం సమస్యాత్మక గ్రామాలైనా మద్దూరు పట్టణంలో మండలంలోని రెనివట్ల, నిడ్జింత గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగినప్పుడు ఆర్ఏఎఫ్ బృందాల వెంటనే చేరుకొని అదుపుచేయడానికి ఈ ప్రాంతాలపై అవగాహన కల్పించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కిషోర్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రవీంద్ర రోషన్, స్థానిక ఎస్ఐ రాంలాల్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఉమాపతి

మాగనూర్: మండల కేంద్రంలోని బాల, బాలికల వసతి గృహాలను సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఉమాపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు.. విద్యార్థుల హాజరుపట్టిక, మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుకుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో రాణించేందుకు నిత్యం స్టడీ అవర్‌లు నిర్వహించాలని తెలిపారు. వసతి గృహాల వార్డెన్‌లు విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉంటు వారిని క్రమశిక్షణలో పెట్టాలని సూచించారు. అనంతరం వర్షాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్‌లు అబ్జల్ అహ్మద్, అనిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుక్కలతో అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న వార్డు అధికారి

నారాయణపేట రూరల్: కుక్కలపై చిన్నారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని వార్డు ఆఫీసర్ బట్టి ఆంజనేయులుగౌడ్ అన్నారు. పట్టణంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాల, శ్రీహంసవాహిని స్కూల్‌లలో బుధవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అనవసరంగా కుక్కల జోలికి వెళ్లొద్దని, ఆటపట్టించడం వంటివి చేయడంతో వాటికి కోపం వచ్చి ఎదురు తిరిగే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ క్రమంలో కుక్క కాటుతో రెబిస్ వ్యాధి వస్తుందని చెప్పారు. కుక్కలు ఉన్న చోటు నుంచి వెళ్లే సమయంలో మనకు కుక్కకు మధ్యలో ఏదైన వస్తువు ఉంచుకునే ప్రయత్నం చేయాలని, పెంపుడు కుక్కలకు సైతం టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రిన్సిపాల్ రాజేష్‌కుమార్, టీచర్లు సుజాత, నమ్రత, ఉష, అమల, అఖిల, రేవతి, సౌజన్య, తిరుపతి, నర్సింహులు, శ్రీనివాస్, ఉదయ్ పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి



అమరచింతలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ గోవిందరాజులు

కొత్తకోటరూరల్/ఆత్మకూర్/అమరచింత: పభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. బుధవారం కొత్తకోట మండలంలోని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, పెద్దమందడి మండలంలోని వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ఆత్మకూర్‌లోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను, అమరచింతలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. గతేడాది పది తరగతిలో 50 శాతానికి మించి ఫలితాలు రాలేదని, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు అనుసరిస్తున్న ఉన్నతి కార్యక్రమంతో పాటు పదో తరగతి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన లక్ష్య కార్యక్రమ నిర్వహణ కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓలు కృష్ణయ్య, భాస్కర్‌సింగ్, జీహెచ్‌ఎంలు విష్ణువర్ధన్‌రెడ్డి, కొండాపురం బాలరాజు, కృష్ణవేణి పాల్గొన్నారు.

మక్తల్‌లో భారీ వర్షం

మక్తల్: పట్టణంలోని మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. మక్తల్‌లోని భారీవర్షానికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎదుట రోడ్లపై నీరు నిల్చిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అలాగే ఎల్లమ్మ కుంటలో నీరుచేరి జలమయంగా మారింది. ఇళ్ల మధ్యలో మురుగు కాల్వలు నిండి చెత్తచెదారం అడ్డంగా నీరు నిలిచి రోడ్లపై పారింది. దీంతో మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్ కాలనీలో పర్యటించి సహాయక చర్యలు ఏర్పాటుచేసి ప్రజల ఇబ్బందులు తొలగించారు. అదేవిధంగా మండలంలోని మాద్వార్ గ్రామం చెరువు అలుగు పారుతుంది. ప్రస్తుతం కురిసిన వర్షానికి చెరవులోకి నీరు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



నీటితో నిండుగా పారుతున్న మాద్వార్ చెరువు



మక్తల్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వద్ద..